COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,
**తేది : 09 ఫిబ్రవరి, 2023.**

# పెద్దాపురంలో మృతి చెందిన కార్మిక కుటుంబాలను ఆదుకోవాలి.
# కుటుంబానికి కోటి రూపాయలు పరిహారం చెల్లించాలి

కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం జి.రాగంపేటలో అంబటి సుబ్బన్న ఆయిల్ ఫ్యాక్టరీలో ఏడుగురు కార్మికులు మృతి చెందడం పట్ల సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తున్నది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. ఏడుగురు కార్మికుల మరణానికి కారణమైన ఆయిల్ ఫ్యాక్టరీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి. మృతుల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి కోటి రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని, భద్రతా ప్రమాణాలపై ఆడిట్ జరగాలని సిపిఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది.

ఇకనైనా ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఫ్యాక్టరీలలోను, పని ప్రదేశాలలోను కార్మికుల భద్రతా ఏర్పాట్లు చేసేలా కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాము. ముఖ్యమంత్రి వెంటనే కార్మికుల భద్రత, సంక్షేమంపై కార్మిక సంఘాలు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించాలని కోరుతున్నాను.

జి.రాగంపేటలోని అంబటి సుబ్బన్న ఆయిల్ ఫ్యాక్టరీలో ఈ రోజు ట్యాంకర్‌లను శుభ్రం చేయడం కోసం లోపలకు దిగి ఊపిరాడక ఏడుగురు కార్మికులు చనిపోయారు. ఫ్యాక్టరీల్లో, పని ప్రదేశాల్లో కార్మికులు మరణిస్తున్న ఘటనలు ఈ కాలంలో ఎక్కువయ్యాయి. కార్మికుల భద్రత పట్ల యాజమాన్యాలు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నాయి. ప్రభుత్వాలు కూడా యాజమానులకే కొమ్ము కాస్తున్నాయి తప్ప కార్మికుల భవిష్యత్తు పట్టించుకోవడం లేదు. ఘటన జరిగిన వెంటనే నామమాత్రపు పరిహారం, ప్రకటనలు చేసి చేతులు దులుపుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫ్యాక్టరీలలో కార్మికుల భద్రతా ప్రమాణాలపై ఆడిట్ చేయడం లేదు. కార్మిక శాఖను నిర్వీర్యం చేశారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ మత్తు నుండి రాష్ట్ర ప్రభుత్వం బయట పడాలి. కార్మిక సంక్షేమానికి ప్రథమ ప్రాధాన్యతను ఇవ్వాలని సిపిఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి